# శ్రుతి తప్పిన వీణ



గొల్లపూడి
రాజ్యలక్ష్మీ రాఘవ్

ప్రాణనాథా ప్రభూ పాడా
పాట నీ మనసూ కరుగువా!"

గాంధర్వాన్ని ఆలాపించటానికి వస్తుగా వెలిసిన శిలలా ఆమె సన్నని అతి మధురమైన కంఠం పలికింది. అప్రయత్నంగా తలెత్తి 11 వ నెంబర్ బెడ్‌వైపు చూశాను పాలిపోయిన చెక్కిళ్లమీద బాష్పధారలు! కళ్లల్లో అంతులేని వేదన!!

నా మనసు ఆర్ద్రమైపోయింది "ఆమె ఎవరు? ఎందుకలా కుమిలిపోతుంది??ఆమె బాధ ఏమిటి??? ఆమె కెవరూలేరా????" ఇలాంటి ప్రశ్నలు నాలో నాల్గు రోజులనుండి చెలరేగుతున్నయ్. నాల్గు రోజుల క్రిందట ఉదయం డ్యూటీలో ప్రవేశిస్తూనే ఆమెని చూడగానే నాలో ఒక విధమైన సంచలనం కల్గింది పరీక్షగా చూశాను. ఆమె శరీరం తెల్లగా— అతి తెల్లగా ఉంది. విశాలమందర నేత్రాలు ఏదో పోగొట్టుకున్నట్టు శూన్యంగా ఉన్నయ్ అతి బలహీనంగా— దీన మూర్తిలా ముడుచుకుని కూర్చుని ఉంది ఏవో ప్రశ్నలు అడగాలనిపించింది సమయం కాదనుకుని మిన్నకున్నాను ఏవో జ్ఞాపకాలు తెచ్చుకోవటం, విపరీతంగా దుఃఖించటం, మధ్య మధ్య దగ్గు తెరలు— వీటి నడుమ వీనుల విందుగా— అతి మధురంగా పాటలు! చిత్రం చూస్తున్న దానిలా నాలో అంతులేని ఆశ్చర్యం ఆమె ప్రవర్తన నాలో కుతూహలాన్ని రేపింది నా ఆలోచనకు అంతరాయం కల్గింది

"కనుల నీరు నిండెనోయి
కాంచలేను నీ రూపము
కనుల కొక్కసారి నీవు
కనుపించుము దేవదేవా!"

పాటలో మనసు లీనమయింది శరీరమంతా ఒక రకమైన విద్యుత్తు ప్రవహించింది ఆ గొంతులో ఎంత తియ్యదనం! పాటలో ఎంత కమ్మదనం!!

ఆమె సమీపానికి వెళ్లాను ధైర్యంచేసి సాధ్యమైనంత మృదువుగా అడిగాను "చూడండి! మీ పేరేమిటి?"

"ప్రవీణ" అన్నది సహజంగానే.

"మీకెవరూ లేరా?" అనునయంగా అడిగాను

ఆమె నయనాల్లో నీళ్లు చిప్పిల్లాయ్.

"లేరు!"

ఆమె కన్నీళ్లుచూసి నా మనసు చివుక్కుమంది గతం జ్ఞప్తికితెచ్చి బాధ పెట్టానేమోనని!

ఏదో అడగాలని నోరు విప్పబోయాను ఎడతెరపిలేని తుఫానులా, సుడిగాలిలా, ప్రాణాల్నితోడే దగ్గు ఆమెను ఉక్కిరి బిక్కిరి చేసింది నీరసంగా కళ్లు మూసుకుంది కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచిపోయినయ్ మళ్లీ పాట మొదలు పెట్టింది తిరిగి ఆమెవైపు పరిశీలనగా చూశాను పిక్కిన చెక్కిళ్లు, బలహీనంతో మరీ పెద్దవైన నేత్రాలు! ఎంతమంది పేషంట్లు లేరు? ఎందుకలా నన్ను ఆకర్షిస్తోంది! ఏమిటీ అనుబంధం!" ఆలోచనల్లోంచి తేరుకుని డ్యూటీలో లీనమయ్యాను మర్నాడు నాకు నైట్ డ్యూటీ

ఆమెకు మందు ఇచ్చాను నిశ్శబ్దంగా త్రాగింది. అందరూ నిద్రలో జోగుతున్నారు. కుర్చీ కిటికీ ప్రక్కగా వేసుకుని ప్రకృతిని తిలకిస్తూ కూర్చున్నాను. వెన్నెల విశ్వ ప్రపంచాన్నీ మత్తుతో తడుపుతోంది. చల్లబడి—బరువెక్కిన—విసురుగా కదిలే మేఘాల్ని దాటుతూ ఆకాశం నడుమ రంగవల్లికలా మెరుస్తోంది చందమామ దూరాన చెట్లకొమ్మలు మైకంగా కదుల్తున్నయ్ వెన్నెలకిరణాలు ఫౌంటెన్స్ జువలు కొడుతున్న నీటిలో ప్రతిఫలించి వింతగా మెరుస్తున్నయ్ వెన్నెల మనస్సు నాహ్లాదపరుస్తోంది.

"ఈ వెన్నెల నీడలో
నీ కన్నుల జాడలో"

కోకిల స్వరంతో ఆమె తన్మయత్వాన్ని వెదజల్లుతూ పాడుతోంది నా చూపు లామెవైపు మరలినయ్ ఆమె నిద్రించటంలేదు జాలిను నానుకుని కిటికీలోంచి బయటకు చూస్తూ మధురంగా పాడుతోంది అంతలోనే గుండెలదిరేటట్లు, ప్రక్కటెముకలు కదిలేటట్లు, గొంతు బొంగురు పోయేటట్లు— ఖంగ్ ఖంగ్! దగ్గు ముమ్మరంగా వచ్చింది చైర్ ఆమె బెడ్ సమీపానికి వేసుకున్నాను. ఆమె హృదయాన్ని మృదువుగా నిమిరి ఉపశమన కల్పించాను "మీ రిలా బాధతో పాటలు పాడవద్దు! మనశ్శాంతికోసం ప్రయత్నించండి. వెనుకటివన్నీ ఒక కలలా భావించుకోండి! సాధ్యమైనంత ప్రశాంతత అలవర్చుకోండి! పాటలుపాడి హైరాన పడవద్దు!" మృదువుగా మందలించాను ఆమె నా వంక జాలిగా— దీనంగా చిరుకోపంగా చూసింది "మీరూ ఆ మాటే అంటారా? వద్దానకండి! పాటలు పాడకుండా ఉండలేను. అది నాకు అసాధ్యం! నన్నలా నిర్బంధించకండి!"

ఏదో వేదన తొంగిచూసిందా మాటల్లో

"ప్రవీణా! నీ బాధ ఏమిటమ్మా?"

"వింటావా సర్స్! నా విషాద గీతాల్లోని అపశ్రుతులు విని భరించగలవా? లేదు—నిన్ను బాధ పెట్టలేను!" బాధతో అసహాయంగా అన్నది

"ఆవేశం చెందకు ప్రవీణా! నీకు చెప్పాలని అనిపిస్తే చెప్పు!"

ప్రవీణ నవ్వింది. నీరసమైన ఆ నవ్వులో ప్రత్యేకమైన అందం ఉంది. ఆమె చెప్పిన కథ! తన జీవిత వ్యథ! ఇది—

* * *

రేడియోలో మధురంగా పాడుతోంది ప్రవీణ! ఆసక్తిగా వింటున్నాడు కరుణాకరం

"ఎక్సలెంట్! సుపర్బ్!! మార్వలెస్—" అతని నోటినుండి అప్రయత్నంగా వెలువడుతూన్న ఈ మాటలు— కొన్ని నిమిషాలు వెనక్కు నడిచాయి

మధుర స్రవంతి ఆగిపోయింది "ఇంతవరకూ పాడినవారు ప్రవీణ" రేడియో చెబుతోంది

"ప్రవీణ! ఎంత చక్కని పేరు! పాటల్లో ఎంత ప్రావీణ్యం ఉన్నదీ మనిషెలా ఉంటుందో! కోకిలలా పంచమ స్వరంలో ఎంత తీయగా పాడింది" ఆమె గురించి ఆలోచించకుండా ఉండలేకపోయాడు.

"ప్రవీణగారు రాత్రి 8 గంటలకు మరికొన్ని పాటలు పాడుతారు"

రేడియోలో పలికింది ఓ కంఠం!

"ఆ సమయంలోవెళ్లి తను కలుసుకుంటే? కంఠంలా మనిషి కూడా అద్భుతంగా ఉంటుందేమో? [illegible] వెళ్లి ఆమె పరిచయం చేసుకోవాలి! ఎన్ని పాటలు వినలేదు! ఈమె గొంతులోని మార్దవం ఎవరికున్నది ఒక్క క్షణంలోనే తన్ను ఎంతగా ఆకట్టుకున్నది"

రాత్రి 8 గంటలైంది. అతను రేడియో స్టేషన్‌కు వెళ్లాడు తన్మయత్వంతో వింటూ కూర్చున్నాడు ఆమె కార్యక్రమం ముగించుకొని వచ్చింది

"కంగ్రాట్యులేషన్స్! చాలా అద్భుతంగా పాడారు!!" అభినందనల వర్షం కురిపించారు అక్కడవున్న మరికొంతమంది అందరికీ కళ్లల్లో కృతజ్ఞతను చిందిస్తూ "థాంక్స్!" అన్నది ఆమెవెంట మరో సుందరి ఉన్నది

వారిరువురు బయల్దేరారు!

వాళ్లను వెంబడించాడు కరుణాకరం

ప్రసంగం ఎలా ప్రారంభించాలా అని కొన్ని క్షణాలు తత్తరపడ్డాడు ధైర్యం కూడదీసుకొని మెల్లగా అన్నాడు ప్రవీణతో—

"మిమ్మల్నెలా అభినందించాలో అర్థం కావటం లేదు మీకు మంచి భవిష్యత్తు ఉన్నది మీ స్వరంలోని తియ్యదనం ఇంతవరకు నే నెక్కడా వినలేదు!"

"మెనీ థాంక్స్!"

కొన్ని క్షణాలు మౌనంగా నడిచారు

ప్రవీణ ప్రక్కనవున్న అమ్మాయి అన్నది

"ఈ మాటలు చెప్పటానికి చాలాదూరం శ్రమపడి వచ్చినట్లున్నారే?"

"శ్రమ ఏముంది? నా మనసులోని ఉత్సాహం— ఆత్రం నన్నలా రప్పించింది ఇంతకీ మీరు ఆమెకు ఏమవుతారు?"

"ఫ్రెండ్‌ను నాపేరు నర్మద"

"నన్ను కరుణాకరం అంటారు. బాంక్‌లో పని చేస్తున్నాను" తన్ను తనే పరిచయం చేసుకున్నాడు

ప్రవీణ పెదవులమీద సన్నని చిరునవ్వు లీలగా కన్పించి మాయమైంది

"దయచేసి మా ఇంటికివచ్చి మా ఆతిథ్యం స్వీకరిస్తారా?" అతను ఆహ్వానించాడు

ఆశ్చర్య పరిపూర్ణ వదనంతో అతనివైపు చూసిందామె ఆమెను నిశితంగా పరిశీలించాడు కరుణాకరం బంగారుకాంతులీను శరీరం— విశాల విస్ఫారిత నేత్రాలు ఇంతకంటే ప్రత్యేకమయిన ఆకర్షణ వేరే ఏమీలేదు తను అనుకున్నట్లు మెరుపు వెలుగుకాదు! బొద్దుగాఉంది నర్మదను పరికించాడు గులాబిరంగు ఛాయ, చారడేసి కన్నులు, తీరైన ముక్కూ, చిదమ గొట్టినట్లువున్న పెదాలు అత్యంత సౌందర్యవంతంగా ఉన్నదామె నర్మద అతన్ని చురుగ్గా చూడటం గమనించి చూపులు మరల్చుకున్నాడు

"నా మాటకు సమాధానం చెప్పనేలేదు"

"మీ అడ్రస్ ఇవ్వండి! మాకు వీలున్నప్పుడు వస్తాం!" నర్మద

"నెక్స్టివర్సెంట్ వచ్చే ఆదివారం వస్తాంలెండి" ప్రవీణ అన్నది.

"థాంక్స్!"

దారి చీలింది.

* * *


పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 3-50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

ARHANT BOOK DEPOT,

26, ALIGARH (U. P.)







ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య నగరాల లోను మా ఏజెంట్లు కలరు.

మద్రాసు, బళ్లారి, హాస్పెట, బరంపురం, కటక్, ఖర్గపూరు, కలకత్తా, జంషెడ్‌పూరు, సింద్రీ, ధన్‌బాద్, నాగపూరులలోనున్న మా ఏజెంట్లు కలరు.


# శ్రుతితప్పిన వీణ

అన్న ప్రకారం—ప్రవీణా, నర్మదా, కరుణాకరం ఇంటికి వచ్చారు. అంతమటుకూ వాళ్ళ కోసమే వెయిట్ చేస్తున్న కరుణాకరం వాళ్ళ ఇంట్లోకి ప్రవేశించగానే వికసించిన వదనంతో ఆహ్వానించాడు. ముగ్గురూ సోఫాల్లో ఆశీనులయ్యారు.

"నా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు మీకు ఎలా కృతజ్ఞత తెలియపరచాలో......"

"ఏమీ ఫరవాలేదు." ప్రవీణ చిరుదరహాసంతో అడ్డు వచ్చింది. కొద్దిసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు.

"మీరేం చదువుతున్నారు?"

"పి. యు. సి. ప్యాసయాము ఇద్దరమూ—వీణ చదువు ఆర్థిక ఇబ్బందులవల్ల అంతటితో ఆగిపోయింది. నేను బియస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను" నర్మద అన్నది.

కరుణాకరం లోపలి కెళ్లివచ్చాడు. కొన్ని క్షణాల తర్వాత నీరజ ట్రేలో కాఫీ—టిఫెన్ పట్టుకుని వచ్చింది. నీరజని వాళ్లకు ఇంట్రడ్యూస్ చేశాడు. "మాకజిన్ సిస్టర్! ఎం. బి. బి. యస్. ఫోర్త్ ఇయర్ కాకినాడలో చదువుతూంది. శెలవులకు హైదరాబాద్ చూసిపోదామని వచ్చింది."

ఇద్దరూ నమస్కరించారు.

వాళ్లిద్దర్నీ పరిచయం చేశాడు నీరజకు.

ప్రతివందనంచేస్తూ అన్నది నీరజ.

"గ్లాడ్ టు మీట్ యూ."

కొన్ని నిమిషాలు మౌనంగా దొర్లాయి.

నీరజ ప్రవీణని పాట పాడమని కోరింది. ప్రవీణ మొహమాట పడలేదు— ఒక చక్కని గీతం ఆలపించింది.

కోకిల పాటా, సెలయేటి కలవరం—వెన్నెల చల్లదనం—మల్లెపువ్వు పరిమళం—సవరించిన వీణా తంత్రుల మోతా—గంగా ప్రవాహ ధ్వనీ—లేకువ సవ్వడీ—అన్నీ కల్సి—కాకపోతే విడి విడిగా—మధురంగా— మనోజ్ఞంగా— తేనె సోనలా ఆమె కంఠం మెలికలు తిరిగింది. నీరజ చటుక్కున లేచి ప్రవీణ చేయి పట్టుకుని; "అద్భుతం! సాక్షాత్తూ మీరు అపర సరస్వతే!" మన్నితంగా నొక్కుతూ అభినందించింది. ప్రవీణ మనస్సు నేదో స్వచ్ఛత ఆవహించినట్లయింది. నీరజ మృదు వచనాలు ఆమెకు ఎంతో హాయిగా ఉన్నయ్. మెరిసే కళ్లతో కృతజ్ఞత తెల్పింది.

ఇరువురూ నిష్క్రమించారు.

ఆ తర్వాత కరుణాకరం ప్రవీణనీ— ఆమె కంఠస్వరాన్నీ మర్చిపోలేకపోయాడు. దానికి తగ్గట్లు ఆమె ఒకసారి పబ్లిక్ గార్డెన్స్‌లో— మరోసారి గండికోట చెరువువద్ద తటస్థించింది. వారిద్దరి మధ్య చనువు ఏర్పడింది. సన్నగా తెల్లగాఉండే కరుణాకరం ఆమెని ఆకర్షించాడు. ఒకరోజు పబ్లిక్ గార్డెన్స్‌లో అడిగాడు. "ఇవాళ సాగర్‌లో మంచి హిందీ పిక్చర్ ఆడుతోంది. వెళ్దాం. వస్తారా?"

ఆమె ఏమాత్రం సంకోచించలేదు. ఇద్దరూ సినిమాకెళ్లి ఒకే రిక్షా ఎక్కివచ్చారు. ఆమెని ఇంటి వద్ద దింపి అతను వెళ్లిపోయాడు.

ఇదంతా గమనిస్తున్న నర్మద ఒకరోజు విలదీసి అడిగింది—"నీ ప్రవర్తన నీకేమైనా అర్థమవుతోందా? ఇదంతా అనాలోచితంగా చేస్తున్నావా? కావాలనా? ఎంతమటుకూ ఉండాలో అంతవరకే! ఇలా సినిమాలూ— షికార్లూ ఏమిటి ప్రవీణా?"

"ఇష్టపడి కావాలనే చేస్తున్నాను. నే నతన్ని ప్రేమించాను!"

"ప్రేమా? ప్రేమంటే ఏమిటి? ఇలా అనటం అందరికీ రివాజయిపోయింది."

"ఏమిటి అంటే ఏం చెబుతాను? అనుభవైకవేద్యం."

"పిచ్చిగా మాట్లాడకు! ప్రేమంటే పుస్తకాల్లోది—సినిమాల్లోది కాదు! అవి కేవలం వినోదం కోసం సృష్టించబడ్డవి. ఇది నీ జీవిత సమస్య! నీకు నీ తండ్రి ఉన్నాడు. ఆయన ఉద్దేశంతో పనిలేదా?"

"నాన్న నా మాట ఎన్నటికీ కాదనరు! హర్షిస్తారు."

"నీకోసం వేరెవరుని వెతికి ఉంచారేమో?"

"నా ఇష్టంలేకుండా నాన్నేమీ చేయరు. అయినా ప్రతి మనిషికీ స్వతంత్రం ఉన్నది—ఆలోచించుకునే శక్తి ఉన్నది—నిలబడగల ధైర్యం ఉన్నది—అన్నిటినీ మించిన ఆత్మ విశ్వాసం ఉన్నది. తన మనసుకు నచ్చిన వ్యక్తిని వివాహమాడటం అనుచితం కానేరదు. గుడ్డిగా తల్లిదండ్రులకు నచ్చిన వరుని పెండ్లాడటానికి ఇప్పుడెవరూ పసికందులు కారు."

"తల్లిదండ్రులు చేసిన పెళ్లిళ్లు గుడ్డిగా ఉన్నాయా! ఈనాటి ప్రేమ వివాహాలు సవ్యంగా ఉన్నాయా?—ఈ విషయంలో నా మనస్సు చాలా రోజులనుంచి ఆలోచిస్తోంది. పాత— క్రొత్తల— విభేదం గురించి విశదంగా యోచిస్తే ఈనాడు ఘనకార్యం చేశాం అనుకునేవారే తప్పటడుగు వేస్తున్నారు. పూర్వులు అనగా కొన్ని దశాబ్దాల క్రిందట— నీ వన్నట్లు పసిపిల్లలకే పెళ్లిళ్ళు చేసేవారు. అది అన్యాయమే !— ఆ అన్యాయాన్ని కొందరు మహాపురుషులు నిషేధించారు. కొన్నాళ్లకు ఆ చట్టం సమసిపోయింది. ఆ తర్వాత కన్యకు యుక్తవయసు వచ్చాకనే వివాహాలు జరుగుతున్నయ్‌గా, ఆ వివాహాల్లో ఏది అసవ్యమో ఉదహరించు ! తల్లిదండ్రులు బిడ్డల క్షేమం ఆశిస్తారని అనుకోవటంలో ఏమాత్రం సంశయం లేదు !— ఈమాట నీవూ ఒప్పుకుంటావు. తన బిడ్డ సుఖపడాలనే ఆశతోనే తమకు నచ్చిన సంబంధము చేస్తారు. అలాగే సుఖపడుతున్నారు కూడా! —ఈనాడు ప్రేమంటూ బయల్దేరిన వారంతా అంతకంటే ఏ ఆనందం అనుభవిస్తున్నారు ? కొంచెం వివక్షత, విచక్షణతో ఆలోచిస్తే వాళ్ళకున్న అన్యోన్యత ఇప్పటివారిలోనే లోపిస్తున్నది— దీని కంతకూ కారణం ఏమిటో తెలుసా?—

పెద్దలు ఆశీర్వదించి—పెళ్లిచేసిన యువతీ యువకులు పెళ్లి చేసుకున్న తర్వాత ప్రేమించుకుంటున్నారు. ఆ ప్రేమ స్థిరమైనదీ, ఎన్నటికీ చెదరనిదీ, అతి నిర్మలమైనదీని. మనసు ఒకే ఒక వ్యక్తికి హృదయపూర్వకంగా అర్పిస్తారు !— ఆ మనసులో మరొక వ్యక్తికి స్థానం ఉండదు. ఈనాడో ? అందరిలో అతితెలివి ప్రబలింది. "ప్రేమించాం" అంటారు. నిజంగా మనోవాక్కాయకర్మలా అతన్ని ప్రేమిస్తున్నారా ? ఆమాట వారి ఆలోచన్లలోకి దూరదు ! ఒక అందమైన యువకుడి అందానికి తమ హృదయం అర్పిస్తారు. మరొక ఉన్నత విద్యావంతుడి విద్యకు

ఆమె హృదయంలో స్థానం లభిస్తుంది ఆగర్భ శ్రీమంతుడి 'శ్రీ' కి తమ మనసును కైంకర్యం చేస్తారు. ఇలా రకరకాలుగా తమ హృదయాన్ని కొన్ని ముక్కలుచేసి తలా కాస్త పంచి ఇస్తారు సర్వస్వం ఒకే వ్యక్తికి ఇచ్చామనుకుని తృప్తి చెందుతారు. నిజానికి ఇది జరిగేది! ఉన్న హృదయం కాస్త ముక్కలైపోగా ఆమెకు మిగిలింది ఏమిటి? శూన్య హృదయం

ప్రతి మనిషికీ ఏదో ఒక లోపం ఉండటం సహజం స్త్రీ కోరుకున్నట్లు ఒక మనిషిలోనే అందం, సమయం, విద్య, అనురాగం, సహృదయత, హోదా, సంపద ఉండవు కదా! చివరకి ఆమె ఏదో క్వాలిఫికేషన్ ఉన్న వ్యక్తినే చేపట్టక తప్పదు ఆమె కోరుకున్నవీ, అనుకున్నవీ అతనిలో శూన్యం పెళ్ళికాకముందు తన స్థితి మరిచి కలలు కంటుంది ఆ కలలు స్వేచ్ఛగా విశ్వమంతా వ్యాపిస్తాయి తీరా ఆమె నిజ పరిస్థితిలో అడుగు పెట్టేసరికి సామాన్య సంసారజీవితం!—ఇంత తేడా ఆమె సహించనేరదు ఫలితం మనస్పర్ధల బ్రతుకూ, నిలకడలేని జీవితం, చంచల మనస్తత్వం!— ఇవీ మిగిలేవి దీని కంతకూ మూల కారణం చెప్ప మంటావు? ఈనాటి స్వేచ్ఛ?" ఊపిరికోసం ఆగింది నర్మద నవ్వింది ప్రవీణ "నీమాటలీవేళ వింతగా ఉన్నయ్"

"నగ్నసత్యాలు ఈ రోజుల్లో ప్రతి మనిషినీ వణికిస్తున్నయ్!— అవి నిజమని ఒప్పుకోరు ఎందుకో తెలుసా? గౌరవభంగం! చిన్నతనం!! అందరి మనస్తత్వాలూ క్రొత్త మోజులో మునిగి ఉన్నందువల్ల—తమమీద దండెత్తగలరనే భయం వల్ల!"

"స్వేచ్ఛ స్త్రీకి అవసరం లేదంటావ్! అంతేనా నువ్వు చెప్పేది?"

"అవసరంలేదు! గట్టిగా చెబుతున్నాను పైగా అనర్థదాయకం కూడా! "స్వేచ్ఛ!" అసలు స్వేచ్ఛంటే ఏమిటి? ఏమైనా ఆలోచించారా? స్వేచ్ఛ ఏ రూపంలో ఉంటుందో అర్థం తెలుసా? నాలుగు గోడలమధ్య స్వేచ్ఛ ఉండదా? స్వేచ్ఛంటే ఒంటరిగా ఎడారిలో నిల్చుని చుట్టూ నిరామయంగా కన్పించేదే స్వేచ్ఛా? నాలుగు గోడల మధ్య బందిఖానానా? అది మాత్రం స్వేచ్ఛ కాదని రుజువేమిటి? స్వేచ్ఛకు పరిమితం, పరిధి ఉన్నదా?

బాల్య వివాహాలు అన్యాయం అక్రమం—అయినా దానివల్ల ఒక సుగుణం లేకపోలేదు ఆ అయిదేళ్ల పిల్లకు ప్రపంచజ్ఞానం తెలియదు తీరా వారికి ప్రపంచం— మనుషులు అర్థమయే ఈడుకు ఆపిల్ల ఆశలన్నీ ఒకే ఒక వ్యక్తిమీద కేంద్రీకరించబడి ఉంటయ్ అతడు ఆమె భర్త! అతనితో తప్ప వేరే పరపురుషునితో సంభాషించకూడదు ? తల్చుకోకూడదు అలాంటి కట్టుబాట్లు ఉండటం వల్లనే ఆనాటి స్త్రీలు, పతివ్రతలు, పవిత్రులు, ప్రతులుగా పేరుపొందారు సంసారంలో ఏవిధమైన పొరపొట్లు, మనస్పర్థలు లేకుండా ఒదిగి కాలం దొర్లించారు నీ భాష ప్రకారం వారికి స్వేచ్ఛ లేదనే అనుకుందాం! అయినా వారికి వచ్చిన లోటేమిటి?—సరే, అది అలా వదిలేద్దాం!

నేటి స్త్రీలు స్వేచ్ఛ సంపాదించామంటున్నారు సమాన హక్కులు పొందారు పురుషులతో సరి సమంగా ఉద్యోగాలూ, బాధ్యతలూ స్వీకరిస్తున్నారు బాగానే ఉన్నది కాని పురుషుల దృష్టిలో ఎంత హీళనైపోయారో గమనించావా? "పెళ్ళికాని యువతి పవిత్రంగా ఉన్నదని నమ్మకం ఏమిటి?" అనే శంకలు ఉద్భవిస్తున్నయ్

స్త్రీ అస్వతంత్రగా ఉన్నప్పుడు ఆమె ఆలోచనలు భర్త, పిల్లలు, తన సంసారం, భవిష్యత్ తీర్చిదిద్దటం, వీటి చుట్టూ పరిభ్రమించేవి స్వతంత్రం వచ్చాక "తన అందం ఇతరుల నాకర్షించటం, అతి చనువు, తెగింపు, తనకు కాబోయే మన్మధుడు, అతనికి బానిసగా వ్యవహరించకుండా ఉండటానికి తగ్గ ప్లానులు!" ఇవీ ఆలోచనలు దీనివల్ల నాడు పరస్త్రీ అంటే గౌరవంగా, మర్యాదగా ప్రక్కకు తప్పుకునేవారు అంతకంటే వినయంగా ఒదిగి వెళ్ళేవారు ఆడవారు నేడు బజార్లో అమ్మాయి కన్పించిందే ఆలస్యం దేబిరి చూపులు, వెకిలినవ్వులు, పిచ్చికూతలు, వెలువడుతున్నయ్ స్త్రీలలో కూడా అందుకు తగ్గట్లే వస్త్రధారణ, నిర్లక్ష్యం ప్రబలిపోయింది ఇదంతా ముఖ్యంగా స్వేచ్ఛవల్ల కలిగిన ఫలితం— స్త్రీకి మొదటి శత్రువు స్వేచ్ఛ! స్వతంత్రం "ఇన్ని మాటలంటున్నావ్ నీ మాటల ప్రకారంగా నీ జీవితాన్ని మలుచుకుంటున్నావా?" అని నన్నడగవచ్చు! నే నొక్కదాన్నీ ప్రయత్నించి ప్రయోజనమేమిటి? నా చుట్టూ ఉన్న మనుష్యుల్లో మార్పులేంది నేనేం చేయగలను?— నాకు సాధ్యమైనంతవరకు ఆచరణలో పెట్టాలనే నా ఆవేదన!"

"డిబేట్‌లో పాల్గొంటావు కాబోలు! అనర్గళంగా ఉపన్యాసం దంచుతున్నావ్!"

"అంతే ప్రవీణా! నా మాటలు నీ తలకెక్కవ్! అది సరే, నీవంటే అతనికి ఇష్టమేనా? అతని తల్లి, దండ్రి అనుమతి అవసరంలేదా? అడిగావా?"

"అడగలేదు! అతని చర్యలవల్ల గ్రహించాను. ఆయనకి తల్లీ దండ్రీ లేరు అతను ఒక్కడే!"

"ఎక్సలెంట్! అతని అభిప్రాయం తెల్సుకోకుండానేనా ఈ మాటలు!"

"అతనికి ఆమోదమే! నాకు తెలుసు"

"చాలా సంతోషం! అతని పూర్తి అభిరుచులను అడిగి తెల్సుకో నీ మనస్తత్వానికీ, అతని ఉద్దేశాలకూ సరిపడతాయో లేదో యోచించు. నీ హాబీస్ అతనికి నచ్చుతాయో లేదో అడుగు!— అన్నీ నీకు సంతృప్తికరంగా ఉంటేనే నీవు సుఖపడగలవు! నీ శ్రేయోభిలాషిగా నేను చెప్పేది ఇది మాత్రమే!—"

"నాకు తృప్తి అన్పిస్తేనే పెళ్ళి, అంతదాకా నీ కనుమానం అవసరంలేదు"


చంద్రుడు నిశ్శబ్దంగా వెన్నెలను వర్షిస్తున్నాడు ఇద్దరూ ఆలోచనల్లో పడ్డారు

* * *

పిండారబోసినట్లు వెన్నెల!— సర్వ ప్రకృతి వెన్నెల్లో మెరిసిపోతోంది అందమైన ప్రకృతి మధ్య ప్రణయజీవుల్లా ప్రవీణా— కరుణాకరం! ప్రవీణ తన తలను అతని ఒడిలో పెట్టుకుని పడుకుని ఉన్నది కరుణాకరం ఆమె కన్నుల్లోకి చూస్తూ కూర్చున్నాడు

"నీవు నాదాన వవుతావని కలలో కూడా అనుకోలేదు ప్రవీణా!"

"అనుకోకుండా ఎలా చేసుకున్నారో ?"



# శ్రుతితప్పిన వీణ

"నీ కంఠం విన్న మరుక్షణమే నా హృదయం నీకు అంకితమయింది నీవు నాలో ప్రతిష్ఠితమై పోయావు! నిన్ను చూసేదాకా నా మనసు ఆగలేదు. రేడియోస్టేషనుకు పరిగెత్తుకొచ్చాను"

"అలాగా పాపం! ఎంత శ్రమపెట్టాను రిక్షా దొరకలేదా?" నవ్వును పెదాలతో నొక్కిపెడుతూ చిలిపిగా అన్నది.

"ఇంత చిలిపితనం ఇన్నాళ్ళూ ఎక్కడ దాచుకున్నావు? మాట్లాడితే ముత్యాలు రాల్తాయేమో అని మూతి బిగించి కూర్చునేదానివిగా"

నవ్వును ఆపుకోలేక కిలకిల లాడింది ఆ మంజుల స్వనానికి తన్మయత్వం పొందాడు

"నీలాంటి మధురగాయని నా భార్య కావటం నా అదృష్టం!" ఆమె చెంపలను మృదువుగా స్పృశించాడు

పుచ్చపువ్వుల్లాంటి వెన్నెల— మనోహర ఏకాంత ప్రదేశం, అందమైన ప్రకృతి, చల్లని పిల్లవాయువులు, ప్రియుని పరిష్వంగం— ఆమెనుత్తేజపరిచినయ్ చెవుల్లో రహస్యం చెప్పినట్లు అన్నది— "పాట పాడనా?"

"ఇలాంటి మధుర సమయంలోనా? వద్దు, వద్దు! నన్నిలాగే ఉండనియ్ నిన్నిలా చూస్తూ జన్మజన్మాలూ ఉండిపోగలను" కించిత్ విస్మయపడ్డది ప్రవీణ "తన కంఠస్వరానికి ముగ్ధుడయినట్లు చెప్పి—ఇలా వద్దంటా డేమిటి? కోకిల కన్నా మిన్న అని అభినందించి ఇలా నిరాకరిస్తా డేమిటి?" ఆమె గొంతులో తపన ఆగలేదు పాట ఆమె పెదాలమీద నర్తించింది సర్వప్రపంచం ఆమె కలకల స్వనానికి ముగ్ధగా స్తంభించిపోయింది రాత్రి నిశ్శబ్దం వళ్ళో నిద్రబోతోంది ఆకాశం వెన్నెల వెలుగులో వింతగా మెరుస్తోంది అనిర్వచనీయమైన ఆనందం సుట్టూ వ్యాపించి ఉన్నది ఆమె గంధర్వగానాన్ని చెవులు రిక్కించి వింటున్నది ప్రకృతి

ఆకాశం నీలిమా, వెన్నెల చల్లదనం, పువ్వుల్లో పరిమళం, కంఠంలో తియ్యదనం, కరుణాకరాన్ని ఏవేవో లోకాలకు తీసుకుపోతోంది

పాట ఆగిపోయింది

స్తంభించిన ప్రకృతిలో చలనం కల్గింగి

ప్రవీణ పరవశత్వంతో మూసుకున్న కళ్ళు విప్పి అతనివైపు చూసింది కన్నులతోనే అడిగింది "బావుందా?" అని

ఆమెని హృదయానికి గట్టిగ అదుముకుని తన అభినందనలను వ్యక్తపరిచాడు

* * *

"వీణా! త్వరగా వంట కానీయ్! లేటై పోతోంది క్విక్!"

వంట ఇంట్లోంచి సన్నని రాగం మాత్రం విన్పిస్తోంది —జవాబులేదు

"అబ్బబ్బ! ఈ పాటలతో చచ్చిపోతున్నాను బాబూ!" విసుక్కున్నాడు నెమ్మదిగా

కూనిరాగం తీసుకుంటూ వచ్చింది ప్రవీణ "పిల్చారా?"

"అవును! ముందర నీవా పాట ఆపి నా మాటలు సావకాశంగా విను!"

"చెప్పండి!"

"వంట అయితే నా కింత పారేయ్! నే ఆఫీసుకు పోయాక నీ ఇష్టమొచ్చినంతసేపు పాడుకో!"

"నాపాట మీకు చాలా యిష్టంకదూ?"

"ఇష్టమే! దానికీ ఒక సమయం— సందర్భం ఉంటుంది"

"ఏం చేయమంటారు? నా కలా అలవాటు అన్ని వేళలా నా నోట్లో పాట మెదులుతూనే ఉంటుంది"

"ఆ అలవాటు మానుకో, నేను సగం బ్రతుకుతాను"

ఆశ్చర్యంగా చూసింది— ఎర్రబడింది వదనం

"నా పాట మీకంత ప్రాణాంతకంగా ఉన్నదా?"

నవ్వుతూ "అబ్బ! అప్పుడే వీణాదేవికి కోపం వచ్చిందే! నేను తమాషా కన్నానే! అలా సీరియస్‌గా తీసుకోకు"

ఆమె నిట్టూర్చి వంటఇంట్లో కెళ్ళింది.

* * *

బాలుడు: (స్టాంప్ వెండరుతో) సార్! 4 ఐదు పైసల స్టాంపులు, 8 రెండు పైసల స్టాంపులు, 6 పది పైసల స్టాంపులు, 2 యాభై పైసల స్టాంపులు మొత్తం ఎంత అవుతుంది సార్!

స్టాంప్ వెండరు: నూట తొంభై ఆరు పైసలు అవుతుంది అబ్బాయి!

బాలుడు: నాకు స్టాంపులు వద్దు సార్! మా స్కూలులో ఇంటిలెక్క ఇచ్చారు అందుకని.

వెంకటేశ్వరన్ (అనంతపురం)

"వీణా!"

"ఊఁ!"

"వెన్నెల వచ్చినట్లుంది—డాబామీద కి పోదామా?"

"అలాగే స్వామీ!"

వెండి వెన్నెల వెలుగులో మనసులో ప్రశాంతత ముప్పిరిగొనగా ముగ్ధగా ఆకాశంవైపు చూస్తూ కూర్చున్నాడు కరుణ

"నిజంగా వెన్నెల ఎంత అద్భుతమైంది! ఎంత అందమైంది!! ఎలాంటి బాధనైనా— తేలికగా తీసివేసే ఈ హాయి ఇలాగే శాశ్వతంగా ఉంటే ఎంత బాగుండును!" ప్రవీణ వైపు చూశాడు ఆమె ఈ లోకంలో లేదు నిమీలిత నయనాలతో అస్పష్టంగా గొణుగుతున్నది పాట

అతని వదనం ఒక్క క్షణం చిన్నబోయింది వెంటనే కోపం ఆక్రమించుకుంది

"ఏయ్ మొద్దూ! ఎప్పుడూ అలా పాడక! ఆరోగ్యప్రదం కాదు"

"నా పాటలంటే అప్పుడే మీకు విముఖత్వం కల్గిందే?"

"పొరపాటు! నీ పాటంటే ఎప్పటికీ యిష్టమే దాన్ని అమూల్యంగా పాడుకోవాలి అపురూపంగా చూసుకోవాలి సర్వవేళలా చెవులకు సోకుతుంటే దానికి విలువ ఏముంటుంది?"

"ఏవిటో ఈ అలవాటు మానుకోలేను నా ప్రమేయం లేకుండానే, నా ప్రయత్నం లేకుండనే అది అలా సాగుతుంటుంది దాన్ని అరికట్టలేనేమో?"

"తెలియనివార పిచ్చి అనుకుంటారు వీణా!"

వీణ ముఖం అరుణిమ దాల్చింది "పెళ్ళికి ముందు మీరూ అలానే అనుకున్నారా?—అయితే చాలా పొరపాటు చేశారు పిచ్చిదాన్ని చేసుకుని"

"అబ్బ! నీ కంఠంలోనే కోపం వస్తుంది ఎలా నచ్చచెప్పాలో తెలియటంలేదు"

కొన్ని క్షణాలు మౌనంగ గతించినయ్.

"రేపు నాకు రేడియో ప్రోగ్రాం ఉన్నది" ప్రసంగం మార్చింది

"అలాగా!"

"సినిమాలో కూడా ఛాన్సు రావచ్చుని అంటున్నా రంతా!"

"అంతా అంటే ఎవరు?"

"నా కంఠం విన్నవాళ్ళు — మీరు తప్ప!"

"నర్మద రావటం లేదం?"

"పరీక్షలకు శ్రద్ధగా చదువుతోందిట!"

అతను కళ్ళు మూసుకుని ప్రక్కకు తిరిగి పడుకున్నాడు

* * *

అతను నవలను చదువుతున్నాడు మంచి పట్టులో ఉంది ప్రవీణ వచ్చింది నోటవెంట పాట తరగలు తరగలుగా అవిరళంగా వినవస్తోంది తమలపాకులు చిలుస్తూ కూర్చుంది.

"కొంతసేపు పాట ఆపు వీణా! నవల అర్థం కావటంలేదు"

ఆమె మాట్లాడకుండా లేచి వెళ్ళిపోయింది.

అతని నవల పూర్తయింది

వీణ కన్పించలేదు ఇల్లంత వెతికాడు వంట ఇంట్లో పడుకుని నిద్రపోతోంది చెక్కిళ్ళమీద కన్నీటి చారికలు! అతని హృదయం ద్రవించింది. ఆమె చెంపల నిమురుతూ ఏదో గొణుక్కున్నాడు ఆమెని చేతుల్లోకి తీసుకొని గదిలో మంచంమీద పరుండబెట్టాడు

ఆమెకు మెలకువ వచ్చింది

కళ్ళు విప్పలేదు!

అతను నిద్రపోయాడు

ఆమె లేచింది కిటికీ దగ్గరున్న కుర్చీలో కూర్చుంది కటిక చీకటి చిక్కని నిశీధి రాత్రి నీడలో నిద్రపోతోంది అంధకారం ఆక్రందన చేస్తోంది ఆ నిశీధి నిశ్శబ్దం మధ్య గుండెలు పగులగొట్టుకునే కీచురాళ్ళ రొద ఉధృతంగా వినవస్తోంది

"మీ కంఠం అద్భుతంగా ఉంది!"

"కొంచెం పాట ఆపు వీణా!"

ఆమె చెవుల్లో ఈ మాటలు ప్రతిధ్వనిస్తున్నయ్. నర్మద మాటలు గుర్తుకొచ్చాయ్ నిట్టూర్చింది. "ఏమిటో, అప్పుడే జీవితమంటే విసుగువుడ్తోంది.

తన కంఠాన్ని విని ప్రేమించి పెళ్ళిచేసుకున్న కరుణాకరం ఇప్పుడు తన గొంతునే సహించలేకపోతున్నాడు అతను నిజంగ తన్ను ప్రేమించాడా ? తన పాటలమీద అతనికి అభిమానం ఉన్నదా ? తన్ను మోసగించలేదు కద ! లేకపోతే ఇంతలోనే ఎంత మార్పు ! ఇప్పుడు తన కర్తవ్య మేమిటి ? లోపం తనలోనే ఉన్నదా ? ఈ అలవాటు మానుకోగలదా? సాధ్యమా ! ఎలా ? తన ప్రమేయం లేకుండా దొర్లుకొస్తుందే ! ఆ ప్రవృత్తి నెలా అరికట్టడం ? అతని మనస్తత్వంలో మార్పు సంభవించిందా, లేక తనే పొరపాటు పడుతోందా ?—పెళ్ళికాని క్రితం కూడా కాదు కాదు తను పుట్టినప్పటి నుంచీ పాట తన ప్రతిధ్వని ! తన నీడ !! తనని కన్నవాళ్ళు—తనపై ఎలాంటి విసుగునూ ప్రదర్శించలేదే !"—ఆమె బాధగా వెనక్కి జారగిలబడి కళ్ళు మూసుకుంది "ఈ మనోవేదనకు ప్రశమన మేమిటి ? — తన బాధనంతా అతనిముందే కడిగి వేస్తే ?—నవ్వుతాడా ? అది తన అసమర్థత క్రింద జమకట్టి హేళన చేస్తాడా ?"—ఏ నిర్ణయానికీ రాలేక—అసంతృప్తిగా పడక చేరింది ప్రవీణ

* * *

రేడియోలో క్రికెట్ టెస్ట్ మాచ్‌పై కామెంటరీ వస్తోంది ఉత్సాహంగ, ఆసక్తిగా వింటున్నాడు కరుణాకరం అలని ఉత్సాహం క్రమక్రమంగా అధికమౌతోంది "షాట్స్" కొడుతున్నాడు ప్రవీణ వచ్చింది !

ఆమె పెదవులపై పాట లీలగా మెదులుతూనే ఉంది !!

"ఒక్క అరగంట ఇక్కడనుంచి వెళ్ళు ! నన్ను డిస్టర్బ్ చేయకు !" విసుగ్గా అన్నాడు

తెల్లబోయింది "నేనేం చేశాను"

"లక్షసార్లు చెప్పాను అస్తమానం పాడవద్దని ఛ ఛ ! వేళాపాళా లేకుండా పాడు అలవాటు !!"

మాట్లాడలేకపోయింది ప్రవీణ "తనమీద ఇంత అసహ్యం ప్రబలిపోయిందా ? ఇంత రోత పుడ్తోందా అతనికి ?" కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగినయ్ అవ్యక్తంలో ఎదురుదిరిగి కదలబోయింది ఎదురుగా నర్మద !

గుమ్మంలో నిల్చుని ఆదుర్దాగా ఆమె వైపే చూస్తోంది

రెండు క్షణాల్లో తమాయించుకుని చిరునవ్వు తెచ్చిపెట్టుకుంటూ ఆహ్వానించింది "ఈ ఘటన నర్మద చూడలేదు కదా !" మనసులో పీకుతూనే ఉంది శ్రద్ధగా క్రికెట్ రిలేలో మునిగివున్నారు

"అలా ఉన్నావేం వీణా ?"

"ఎలా ఉన్నాను ?"

"ఏ మనసులో ఏ బాధా లేదా ? నిజం చెప్పు"

"బాధ ! బాధెందుకు ?" నీరసహాసం చేసింది

"దయాంబరంగా కు హృదయాంతర్గత భావాలు ఎలాంటివైనా వెల్లడించకుండా దాచుకుండా ప్రస్ఫుటమౌతాయ్ ! మనస్సుకు దర్పణం లాంటిది మోము ! నీలో ఉత్సాహం చాలామటుకు తగ్గిపోయింది ఏదో వేదన అనుభవిస్తున్నావు నాదగ్గర దాపరికం దేనికి ?"

"చాల్లే ! నీమాట లెప్పుడూ ఇంతే వాళ్ళ వేదన ఏమిటి ? చాలా సంతోషంగా ఉన్నాను చాలా చాలా సుఖంగా ఉన్నాను !!"

ఇంకా తరచి—తరచి అడగలేక పూరుకుంది నర్మద టాపిక్ మరోదారి పట్టింది కాలేజీ విషయాలు, పరీక్షలు, ఫ్రెండ్స్ గురించి ప్రవాహంలా కొంతకాలం గడిచిపోయింది

"నీరజ శలవులకు వస్తుందా ?"

"రాదుట ! ఆమెకు పెళ్లి నిశ్చయమైంది"

మౌనం దాల్చింది నర్మద

"నీ పెళ్లెప్పుడు ?"

"అందులో నా ప్రసక్తి ఏమీలేదు పూర్తిగా నా తల్లిదండ్రులకు వదిలివేశాను"

తప్పుచేసినదానిలా మరి మాట్లాడలేకపోయింది ప్రవీణ కరుణాకరం వచ్చాడు నర్మదను పలుకరించాడు ఆమెతో నవ్వుతూ—ఆసక్తిగా మాట్లాడుతున్న అతన్ని చూసి ఒక్క క్షణం అసూయలో దహించుకుపోయింది ప్రవీణ హృదయం మరుక్షణమే తన అపార్థానికి సిగ్గుపడి నిందించుకుంది

నర్మద వెళ్ళిపోయింది

మౌనం మిగిలింది అంతటా !

* * *

"చూడు వీణా ! నా మాటలు వివరంగా అర్థం చేసుకో పిచ్చి పిచ్చి ఆలోచనలతో ఆరోగ్యాన్ని పాడు చేసుకోకు నీవు పాటలు పాడటం ఆపితే నీకు సగం స్వస్థత చేకూరుతుంది"

"నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకూ పాట ఆగిపోదు !"

"అదే నేను చెప్పేది నీ మొండి పట్టుదల మాను సంతోష సమయాల్లో ఎప్పుడైనా ఆహ్లాదంగా పాడుకోవాలి ఇలా అస్తమానం పాడితే వినేవాళ్లకు విసుగు—పాటంటేనే అసహ్యం వేస్తుంది"

"అది సహజమేలెండి క్రొత్తొక వింత—పాతరోత నా పాటంటే చెవి కోసుకుంటానని ఆనాడు ప్రగల్భాలు పల్కిన మీరు—చివరికి నా పాడే గిట్టకుండా ఉన్నారు ఇప్పుడు నాకు బాగా అర్థమైంది అది ప్రేమకాదు—మోజు !" దగ్గు తెర అడ్డువచ్చింది

"నీ ఆరోగ్యం బాగా లేనప్పుడు ఆ రేడియో ప్రోగ్రాం లెందుకు ?"

"నేను మానను మానుకోలేను ఒకప్పుడు ఆ రేడియో వల్లనే మనకు పరిచయమైన సంగతి మీకు గుర్తేనేమో ?"

"అవన్నీ గతించిపోయిన మధుర క్షణాలు ! అవి మళ్లీ మన జీవితాల్లో ప్రవేశిస్తాయనుకోవటం పొరపాటేనేమో !"

"నిజంగా మీరేనా ఈ మాటలు మాట్లాడేది ? ఒక్కసారి మీ ప్రవర్తనను సమీక్షించుకుని ఆలోచించండి ఎవరిది పొరపాటో స్పష్టంగా తెలుస్తుంది"


కరుణాకరం వదనం కోపంతో కందింది

"వీణా ! సహనానికి పరీక్ష పెట్టకు ! కోపం వస్తే నా ప్రవర్తన నాకే భయంకరంగా ఉంటుంది"

రెచ్చిపోయింది ప్రవీణ మొండిధైర్యం వచ్చింది

"ఏంచేస్తారు ? చావ బాదుతారు అంతేనా ? ప్రస్తుతానికి అది ఒక్కటే మిగిలివుంది. అన్నీ ముచ్చట్లు తీరినయ్ కొట్టటం ఒక ఘనకార్యం అనుకుంటున్నారా ? ఈ రోజుల్లో చేతకాని ప్రతి పురుషుడూ చేసే పని అదే ! అలా కొట్టకుండా ఉండటమే ఒక ప్రత్యేకత ! అసలు కొట్టినంత మాత్రాన మనసులోని భావాలను చెరిపివేయగల్గుతారా ? తమ ఆధిక్యతను వెల్లడించుకున్నట్లు అవుతుంది అంతే !"

"ఎందుకలా ఆవేశపడ్తావ్ ? అసలు నీవు పూర్తిగా మారిపోయావు ప్రవీణ ! నా మాటంటే లక్ష్యం పోయింది నీకు"



"మారింది నేనా ? మీరా ?? తిరిగ్గా మనసారా చేసుకోండి !" రోష కషాయితనేత్ర అయింది

ఈ మాటలు అతని మనస్సును కుదించినై ఇక అక్కడ నిలువలేక తన గదిలోకి వెళ్లిపోయాడు ఆమె దగ్గుతున్న సవ్వడి విని సన్నగా నిట్టూర్చాడు "ఇది తన లోపమా ? ప్రవీణ తొందరపాటా ?" మనసు ఆలోచనల పుట్టయింది.

"తన తప్పు ఏముంది ? మొదటనుండి సౌమ్యంగా చెప్తూనే ఉన్నాడుగా అన్నీ అపార్థంచేసుకుని ఈ సాధింపేమిటి ? నచ్చ చెప్పటం ఎలా ? డాక్టర్ ఆమెకు పూర్తి విశ్రాంతి ఇవ్వమన్నాడు చెప్తున్నది అర్థం చేసుకోదేం ? మన సులో ఇంత ద్వేషం పెట్టుకుని ఇకముందు ఎలా సంసారం చేస్తుంది? తనమీద సదభిప్రాయాన్ని పూర్తిగా పోగొట్టుకుంది అసలు తను చాలా పొరపాటు పడ్డాడు బాధగా కణతలు నొక్కుకున్నాడు

ఆవేదనతో అలమటిస్తోంది ప్రవీణ "తను చాలా మోసపోయింది సహృదయుడు, అందంగా ఉన్నాడు తనంటే ప్రాణం విడుస్తాడు—ఇంత కంటే స్త్రీకి ఏం కావాలి ? అతి సంతోషంతో పెళ్లికి ఒప్పుకుంది ఆ సంతోషంలో నర్మద మాటలు చెవి కెక్కలేదు— చివరి కిలా పరిణమించింది జీవితం సర్దుకుపోవాలని తను ఎన్ని సార్లు ప్రయత్నించలేదు ? తన ప్రాణంలో ప్రాణం— 'పాట'—అతని కిష్టంలేదు ! మన స్సుకు విరుద్ధంగా అనాడు అలా నాటకం ఆడటం దేనికి ? ప్రతి వ్యక్తికి నోటివెంట కూనిరాగం వినిపిస్తూనే ఉంటుంది తనూ అంతే ! అది లోపమెలా అవుతుంది ? ఉల్లాసంగా పాడుకోవడం తప్పా ? ఇంత చిన్న విషయాన్నే సహించలేని అతనికి తను గాయని అని ముందే తెలుసుగా ! తెలిసి తన గొంతు కోయటం ఎందుకు ? ఇప్పుడీ మన స్పర్థలు దేనికి ?—పూర్తిగా సౌమ్యత నశించి కోపం మిగిలిందతనిలో తనని ఎన్నిసార్లు చీదరించుకున్నా— అర్థంచేసుకోవటానికి ప్రయత్నించింది తనమీద ఎన్నిసార్లు అధికారం చలాయించినా సహజం అని మౌనం ధరించింది ఇవన్నీ తెలియవా అతనికి ? ఎందుకు తెలియవు ? కావాలనే చేస్తున్నాడు !— స్త్రీ విలాసవస్తువు అనుకున్నట్లున్నాడు తనమీద మోజు తీరింది దులపరించుకుని తిరుగుతున్నాడు అసలు ఎవరికీ కొరగాని తన జీవితం మాత్రం ఎందుకు ? తను పోయాక తన ప్రవర్తనలోని లోపాన్ని తెలుసుకుంటాడా ? కనీసం రెండు కన్నీటిబొట్లయినా విడుస్తాడా ? తన పిచ్చి గాని అతని మనసు ఎందుకు కరుగుతుంది ? పాషాణ సదృశం ! ఆ రాతి నెవరు కరిగించగలరు ?" విరక్తిగా అనుకుంది.

* * *

డాక్టర్ టెస్ట్ చేశాడు. ఏవో మందులు రాసి యిస్తూ ప్రవీణతో అన్నాడు "మీరు ప్రశాంతంగా ఉండాలి. ఆలోచనతో బాధపడ్తూంటే నా మందులు పనిచెయ్యవు సరికదా ఇంకా ఎక్కువవుతుంది. టి. బి. ఇంకా మొదట్లోనే ఉంది మీకు ! మీరుకూడా నాతో సహకరిస్తే త్వరలోనే మీరు స్వస్థత పొందుతారు"

ప్రవీణ ఏమీ మాట్లాడలేదు. శూన్యంగా చూసిందతని వైపు డాక్టర్ వెళ్లిపోయాడు

"ఆయన చెప్పిన మాటలు విన్నావా ? మన సులో శాంతిని దూరం చేసుకోకు !" కరుణాకరం అన్నాడు

"నాకంత అదృష్టంలేదు ఎలా రాసిపెట్టి ఉంటే అలా అవుతుంది.

"వేదాంతానికి ఇదా సమయం ? నన్నడుగుతే నువ్వు పాటలు పాడటం ఆపితే సగం శాంతి లభిస్తుంది"

తోక తొక్కిన త్రాచులా కస్సుమంది ప్రవీణ

"నేను పాడుకుంటాను నా ఇష్టం ! నాకా మాత్రం స్వాతంత్ర్యం లేదా ? మీకంత కష్టంగా ఉంటే చెప్పండి మీకు దూరంగా వెళ్లిపోతాను"

మాట్లాడి ప్రయోజనం శూన్యమని అతను పూరుకున్నాడు

రంగారావు : యీ గ్రంథాలన్నీ చాలా గొప్పవే కాకుండా చాలా ఖరీదైనవి. కాని యిటువంటి పుస్తకాలని మీరు యిలా కిటికీలలోనూ, నేలమీదనూ పడేసి వుంచటం మంచిది కాదు, మంచి బీరువాలలో జాగ్రత్త పర్చాలి.

శాస్త్రులు : మీరు చెప్పింది మంచి సలహా, చదివి జాగ్రత్తగా యిస్తానంటే, పుస్తకాలిచ్చే తెలివి తక్కువ వాళ్ళు వున్నారు. కాని, నమ్మి బీరువా లిచ్చే బుద్ధి తక్కువ వాళ్ళు యీ వూళ్లో లేరు.

వనజ (తాడేపల్లిగూడెం)

"ఆమాట ఎత్తుతేనే మండిపడ్తోంది ! తన శ్రేయస్సునేగా తను కాంక్షింది ! తనతో మాట్లాడటమే మానివేసింది ఏమిటీ బాధ ! ఎలా సాగుతుంది సంసారం ? ఎందుకిలా మారిపోయింది వీణ? అబ్బ ! కావాలనే తెచ్చుకున్నా నీ కుంపటిని!" వ్యథా మనస్కుడై అనుకున్నాడు

ప్రవీణ నాన్న హఠాత్తుగా గుండె ఆగి మరణించాడు ఈ అఘాతాన్ని ఆమె హృదయం తట్టుకోలేకపోయింది "చిన్నతనం నుంచి తన అభివృద్ధినీ శ్రేయస్సునీ కాంక్షించిన నాన్నమాటను త్రోసి— తను ఈ వివాహం చేసుకుంది తనమాట కాదన్నాననే కోపం కూడా మనసులో పెట్టుకోలేదు పెళ్లిముందు ఆశీర్వదించారు 'నీ కన్నివిధాలా సుఖపడ్తాననే నమ్మకం ఉంటే నా అభ్యంతరం ఏముంది తల్లీ ! నీ శ్రేయస్సుకన్నా నాక్కావల్సింది ఏమీ లేదు. నీ ఇష్టప్రకారమే కానీ !' అని ! కానీ నాన్నా ! నా బాధ నీకెలా తెలుస్తుంది !" వెక్కి వెక్కి ఏడ్చిందామె ! "తన కెవరున్నా రింక ? తల్లి దండ్రి వెళ్లిపోయారు అమ్మ ! ఆమె ఎలా ఉంటుందో తనకు తెలియదు తను పుట్టగానే పోయింది నాన్న మళ్లీ వివాహం చేసుకోకుండా తన్ని అల్లారుముద్దుగా పెంచాడు ఇప్పు డాయనా తనతో బంధం త్రెంపుకున్నాడు భర్త ప్రవర్తన ఈ రీతిగా ఉంది ఇక దేన్ని చూసుకుని బ్రతకాలి ? అసలు తను లేకపోతే ఎవరికి నష్టం? ఈ నరకం కంటే చావే సుఖం !"

ఆమెలో ఒకవిధమైన నైరాశ్యత, నిర్లిప్తత ఆవరించింది మనోవ్యథతో టి బి ముదిరింది. ఇంట్లో ఉంచడం కంటే ఆస్పత్రిలో చేర్పడం మంచిదన్నారు డాక్టర్ ! అప్పటికే ప్రవీణంటే విసిగి ఉన్నాడు కరుణాకరం ఆమెని శానిటోరియంలో చేర్పించి తన ఉద్యోగాన్ని రిజైన్‌చేసి ఎటో వెళ్లిపోయాడతడు నర్మదకు పెళ్లయి అత్తగారింట్లో ఉంది చివరకు మిగిలింది ప్రవీణా! ఆమె పాటా !!

* * *

నా కళ్లల్లో నీళ్లు నిండినయ్ ఒక చిన్న విషయం మనిషి జీవితాన్ని ఎంత మార్పు చేస్తుందో ఎంత తారుమారు చేస్తుందో !! ఆమె పాట వినుగు కలిగి సహించలేకపోయా డతడు.

అతడు వద్దనటం సహించలేకపోయిం దామె !

ఫలితం !—మనస్పర్థలతో చెరొక దారి చీలిపోవటం !

ఇద్దరిలోనూ ఓర్పు తక్కువే !

ప్రవీణ వైపు చూశాను

ముడుచుకొని మంచముద్దలా పడుకొని ఉన్నది.

చల్లని రొజ్జగాలి వీస్తోంది

నిశ్శబ్దతగా కూర్చుండిపోయాను

* * *

తూర్పున వెలుగురేఖలు విచ్చుకుంటున్నయ్ అలసటగా ఇంటికెళ్ళిపోయాను పగలంతా ప్రవీణే గుర్తుకొచ్చింది ఆమె మాటలు పాటల పదే పదే మనసులో మెదిలినయ్ ఆరోజు కూడ నైట్ డ్యూటీ ! త్వరగా డ్యూటీలో ప్రవేశించాను. వస్తూనే ప్రవీణ బెడ్ వైపు చూశాను.

శూన్యంగా ఉంది !

మనసు ఆశంకలతో కంపించింది

"ఆమె ఏమైంది ?" పక్క బెడ్‌పైన ఉన్న ఆమెను అడిగాను

"ఆమె చచ్చిపోయింది !"

"ప్రవీణ చచ్చిపోయింది సుఖదుఃఖాలకు అతీతురాలైంది చావుతో సుఖాన్ని తెచ్చుకుంది." నోట మాట రాక పెదవులలోపలే ఈ మాటలు ప్రతిధ్వనించాయి మనసులో బాధ ఆవరించింది. నిన్న నాతో మధురంగా సంభాషించింది ఈరోజు ప్రవీణ అనే వ్యక్తే లేదు ఈ లోకంలో ఎవరో అన్న మాటలు గుర్తుకొచ్చాయ్ "ఓ మొగ తొడగడం, రేకులు విచ్చుకోవటం, ప్రకృతిలో కలిసి నవ్వటం, రాలిపోవటం, ఓ పువ్వు పూసిందన్న జ్ఞాపకం తప్ప ఇంకేమీ మిగలకపోవటం— ఇదీ జీవితం !

ముఖ్యంగా ప్రీతి.